ఎమ్మెల్సీ కవితను కలిసిన మహేశ్



ఎమ్మెల్సీ కవితకు మల్లికార్జునస్వామిఫొటోను అందజేస్తున్న మహేశ్ తదితరులు

కొమురవెల్లి, డిసెంబర్ 27 : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను బీఆర్ఎస్వీ సీనియర్ నాయకుడు ఏర్పుల మహేశ్ శుక్రవారం హైదరాబాద్ ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఫొటోను అందజేయడంతో పాటు త్వరలో ప్రారంభమయ్యే మల్లన్న బ్రహ్మోత్సవాలకు హాజరు రావాలని ఆమెను కోరారు. కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ భారత జాగృతి అధ్యక్షుడు అనంతుల ప్రశాంత్, ముక్కు విరాట్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ రైతు డిక్లరేషన్‌ను అమలు చేయాలి

మంత్రి సీతక్కకు వినతి పత్రం అందజేస్తున్న డీబీఎఫ్, ప్రజా సంఘాల నాయకులు

మిరుదొడ్డి, డిసెంబర్ 27 : కాంగ్రెస్ ప్రభుత్వం వరంగల్ రైతు డిక్లరేషన్‌ను అమలు చేసి రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ (డీబీఎఫ్) కార్యదర్శి పెద్ద లింగన్నగారి శంకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్ ప్రజా భవన్‌లో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖల మంత్రి సీతక్కను డీబీఎఫ్, దళిత ప్రజాసంఘాల నాయకులు కలిసి భూమి లేని, ఉపాధి హామీ, రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేల ఆర్థికసాయం అందజేసే ఆదుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్‌లో రైతు కూలీలకు ఏడాదికి అందజేసే రూ.12 వేల పథకానికి రూ.1200 కోట్లు కేటాయించాలని కోరారు. డిసెంబర్ 28వ తేదీ నుంచి అమలు చేస్తామని ప్రకటించినప్పటికీ నేటికి భూమి లేని, ఉపాధి హామీ, రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు పథకాన్ని అమలు చేయడం లేదన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు నాగయ్య, వెంకట్‌రాములు, విస్సా, కిరణ్, స్కై బాబు, కొండల్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

మేలుజాతి దూడల పరిరక్షణకు చర్యలు

మేలురకంజాతి దూడలను ప్రదర్శిస్తున్న పశువైద్యులు

వర్గల్,డిసెంబర్27: మేలుజాతి దూడల పెంపకం ద్వారా పాల ఉత్పత్తికినాంది పలికినట్లు అవుతుందని గజ్వేల్ ఏడీ డాక్టర్ రమేశ్‌బాబు అన్నారు. శుక్రవారం వర్గల్ మండలం నెంటూర్‌లో పశుగణాభివృద్ధి సంస్థ, గోపాలమిత్రల సమన్వయంతో నిర్వహించిన మేలురకంజాతి దూడల ప్రదర్శన, గర్భకోశ వ్యాధినివారణలో ఆయన పాల్గొని మాట్లాడారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో రోజురోజుకు పాల డిమాండ్ పెరుగుతున్నదన్నారు. దూడల్లో వస్తున్న గర్భకోశ సంబంధిత వ్యాధుల నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. మేలుజాతి దూడల పరిరక్షణకు ,వాటి ఉత్పత్తికి లింగనిర్ధారణ పరీక్షల ద్వారా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వేలూర్ సెక్టార్ పశువైద్యులు డాక్టర్ సర్వోత్తమ్ మాట్లాడుతూ గ్రామాల్లో చేపడుతున్న పశుగణనకు పాడిరైతులు సహకరించాలని కోరారు. అనంతరం పశువులకు నట్టల నివారణ మందులు,గర్భకోశ నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో గోపాలమిత్ర, గజ్వేల్ క్లస్టర్ ఇన్‌చార్జి భాస్కర్‌గౌడ్, గోపాలమిత్రలు శ్రీరాములు, సురేశ్, ఆంజనేయులు, వెంకట్, రాములు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలు నిలబెట్టుకోవాలి

గజ్వేల్‌లో ప్రచారపై్లక్సీని ఆవిష్కరిస్తున్న డీబీఎఫ్ నాయకులు

గజ్వేల్,డిసెంబర్27: అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏగొండస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలో రైతు కూలీలతో కలిసి రాజ్యాంగం విలువల పరిరక్షణ ప్రచార ఫ్లెక్సీని ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ గత ఎన్నికల్లో సాధ్యంకాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. భూమిలేని పేదలకు ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలన్నారు. వ్యవసాయ, ఉపాధి హామీ కూలీలకు ఇచ్చే పథకాలకు సంబంధించి అభిప్రాయ సేకరణ చేసి మార్గదర్శకాలు విడుదలచేయాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు,మహిళలకు గృహవసతి,రైతు కూలీలకు రైతు బీమా, అసంఘటిత కార్మికులకు భరోసా తదితర పథకాలు అమలుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీలు పాల్గొన్నారు.

అమిత్‌షాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్‌చేయాలి

నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

సిద్దిపేట,డిసెంబర్27: పార్లమెంట్‌లో అంబేద్కర్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని సీఐటీయూ ఖండిస్తున్నదని ఆసంఘం జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవి కుమార్ అన్నారు. శుక్రవారం సీఐటీయూ అర్బన్ కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట కొత్త బస్టాండ్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమన్నారు.. తక్షణమే అమిత్ షా క్షమాపణలు చెప్పడంతో పాటు తన పదవి నుంచి వైదొలగాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రజలు, ప్రజాతంత్ర లౌకికవాదులు పోరాటంలోకి కలిసి రావాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తునికి మహేశ్, నాయకులు రాజనర్సు, యాదగిరి, మల్లయ్య, లలిత, అండాలు, రాజయ్య, మహేందర్, చందర్, ఎల్లవ్వ, రాజవ్వ పాల్గొన్నారు.

దుండగులను శిక్షించాలి

వీరారెడ్డి పల్లిలో రవిని ఓదార్చుతున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), డిసెంబర్ 27 : అక్బర్‌పేట-భూంపల్లి మండలం వీరారెడ్డిపల్లిలో ఈ నెల 25వ తేదీన అర్ధరాత్రి గోల్కొండ మోడల్ పాఠశాలకు చెందిన రెండు వాహనాలను గుర్తు తెలియని దుండగులు దహనం చేసిన విషయం విదితమే. ఈ విషయం తెలుసుకున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ట్రైస్మా రాష్ట్ర కోశాధికారి రాఘవేందర్‌రెడ్డితో కలిసి శుక్రవారం పాఠశాల ప్రిన్సిపాల్ రవిని పరామర్శించారు. పాఠశాలకు ట్రైస్మా తరపున రూ.10,5000 ప్రకటించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ స్కూల్ వాహనాలకు నిప్పు పెట్టిన దుండగులను పోలీసులు పట్టుకొని కఠినంగా శిక్షించాలన్నారు.ట్రైస్మా నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కుంట రాజు పాల్గొన్నారు.

బాలుడి కుటుంబానికి ఆర్థికసాయం

శ్రీతేజ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న రాజనర్సు తదితరులు

సిద్దిపేట,డిసెంబర్27: పతంగితో ఆడుకుంటూ ప్రమాదవశాత్తు మచ్చవాణికుంటలో పడి మృతిచెందిన శ్రీతేజ కుటుంబ సభ్యులను సిద్దిపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మంజూలా రాజనర్సు, సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి, 14వార్డు మాజీ కౌన్సిలర్ కంటేం రాజు పరామర్శించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆదేశాల మేరకు రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. మాజీ కంటేం లక్ష్మి, రాజు రూ. 5వేలు ఇచ్చారు. 13 వ వార్డు కౌన్సిలర్ విభోభ, కౌన్సిలర్ మల్లికార్జున్, సంజీవ్,కుంచం శేఖర్, రవి, సాగర్, నరేశ్ పాల్గొన్నారు.

మట్టిరోడ్లకు మోక్షమెప్పుడో?

- రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- మట్టి రోడ్లను బీటీగా మార్చాలని డిమాండ్

బెక్కల్-కూటిగల్ గ్రామాల మధ్య మట్టి రోడ్డు

మద్దూరు(ధూళిమిట్ట), డిసెంబర్27: మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లోని పలు గ్రామాలకు బీటీ రోడ్లు లేక మట్టిరోడ్లతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాలను కలిపే రోడ్లు దాదాపు మట్టి రోడ్లే కావడంతో ఆ రోడ్లపై ప్రయాణం నరకప్రాయంగా మారింది. మట్టి రోడ్లపై ఏర్పడిన పెద్ద గుంతల వల్ల వాహనదారులు ప్రమాదాలబారిన పడుతున్నారు. వర్షాకాలంలో మట్టి రోడ్లపై ప్రయాణించేందుకు ప్రజలు జంకుతున్నారు. మట్టిరోడ్లను బీటీగా మార్చాలని ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. మద్దూరు మండలం లక్కపల్లి-రేబర్తి, వంగపల్లి-ఉప్పరోనిగడ్డ, గాగిళ్లాపూర్-నారదాసుగుడిసెలు, నర్సాయపల్లి-ముస్త్యాల, వంగపల్లి- అమ్మపురం, వంగపల్లి-లద్నూర్, ధూళిమిట్ట మండలంలోని బెక్కల్-కూటిగల్, కూటిగల్-రెడ్యానాయక్‌తండాలకు బీటీ రోడ్లు లేక ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. రాత్రిసమయంలో

నర్సాయపల్లి-ముస్త్యాల గ్రామాల మధ్య మట్టి రోడ్డు

ఏదైనా ఆపద వస్తే మట్టిరోడ్లపై దవాఖానలకు త్వరగా చేరుకోలేని దుస్థితి నెలకొంది. దీనికితోడు మట్టిరోడ్లకు ఇరువైపులా ముళ్లపొదలు ఏపుగా పెరగడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. పలు తండాలకు బీటీ రోడ్డు సౌకర్యం లేక గిరిజనులు అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మట్టిరోడ్లను బీటీగా మార్చాలని మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లోని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

మా టీచర్లు మాకే కావాలని విద్యార్థినుల ఆందోళన

గజ్వేల్ కేజీబీవీ పాఠశాల ఆవరణలో ఆందోళన చేస్తున్న విద్యార్థినులు

గజ్వేల్, డిసెంబర్ 27 : కేజీబీవీల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను రెగ్యులరైజ్ చేయడంతో పాటు పేస్కేల్ అందజేయాలని కోరుతూ కొద్దిరోజులుగా సిబ్బంది ఆందోళన చేపడుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం కేజీబీవీ విద్యార్థినులకు పాఠాలు బోధించేందుకు ఎస్‌జీటీ ఉపాధ్యాయులను తాత్కాలికంగా నియమించారు. శుక్రవారం గజ్వేల్ కేజీబీవీ పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయురాలిని తమకు వద్దంటూ విద్యార్థినులు ఆందోళన చేపట్టారు. తరగతి గదుల నుంచి విద్యార్థినులు పాఠశాల ఆవరణలోకి చేరుకొని గంటల తరబడి ఆందోళన చేపట్టగా స్థానిక ఎంఈవో కృష్ణ అక్కడికి చేరుకొని విద్యార్థినులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ వారు వినకుండా ఆందోళన కొనసాగించారు. కేజీబీవీలో బోధించిన టీచర్లే పాఠాలు బోధించాలని విద్యార్థినులు డిమాండ్ చేశారు.

మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠినంగా శిక్షిస్తాం

అక్బర్‌పేట-భూంపల్లిలో తనిఖీలు చేస్తున్న భూంపల్లి పోలీసులు

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), డిసెంబర్ 27 : దుకాణాల్లో మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠినంగా శిక్షిస్తామని భూంపల్లి ఎస్సై వీ.హరీశ్ అన్నారు. శుక్రవారం అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలో కిరాణం దుకాణాలు, పాన్‌షాపుల్లో నార్కోడాగ్స్‌తో కలిసి పోలీసులు తనిఖీలు చేపట్టారు. కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్, భూంపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అంతర్ జిల్లా దొంగ అరెస్ట్

మూడు తులాల బంగారం, రూ.7,630 నగదు స్వాధీనం

సిద్దిపేటలో దొంగతనం వివరాలు వెల్లడిస్తున్న సీఐ విద్యాసాగర్

సిద్దిపేట అర్బన్, డిసెంబర్ 27 : అంతర్ జిల్లా దొంగను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన సంఘటన సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. శుక్రవారం సిద్దిపేట త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం.. నవంబర్ 5వ తేదీన సిద్దిపేట పట్టణంలోని రాజేంద్రనగర్ హనుమాన్ దేవాలయం, సందీప్‌నగర్‌లో దొంగతనం జరగగా రూ.90 వేల విలువగల బంగారం దొంగిలించినట్లు ఫిర్యాదు రావడం జరిగిందని, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరాలు, సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడి కదలికలు గుర్తించి సిద్దిపేట పట్టణ పరిధిలోని రంగధాంపల్లి చౌరస్తా వద్ద ఉన్నాడన్న నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై తిరుపతిరెడ్డి, సిబ్బంది నిందితుడి పట్టుకున్నారు. నేరస్తుడు ఖమ్మం జిల్లా పెనుపల్లి మండలం బేడబుడగ జంగం కాలనీకి చెందిన తూర్పాటి ప్రసాద్‌గా గుర్తించామన్నారు. నిందితుడిని విచారించి మూడు తులాల బంగారం, రూ.7,630 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడు గతంలో ఖమ్మం, మహబూబాబాద్, కోదాడ, సూర్యాపేట, ఖాజీపేట, ఫుట్ కేసర్, గీసుకొండ పోలీస్‌స్టేషన్ల పరిధిలోని పలు దొంగతనాలకు పాల్పడి జైలుకు వెళ్లి వచ్చినట్లు తెలిపారు. నేరస్తుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ విద్యాసాగర్ తెలిపారు. నేరస్తుడిని పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన ఎస్సై తిరుపతిరెడ్డి, కానిస్టేబుళ్లు శ్రీనివాస్, బాబును ఏసీపీ మధు, సీఐ విద్యాసాగర్ అభినందించారు.

ఫోన్లు అప్పగింత

బాధితులకు ఫోన్లు అప్పగిస్తున్న సీఐ ఉపేందర్

సిద్దిపేట టౌన్,డిసెంబర్ 27 : పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను ఆధునిక టెక్నాలజీ సహాయంతో స్వాధీనం చేసుకొని తిరిగి బాధితులకు టూటౌన్ సీఐ ఉపేందర్ శుక్రవారం అప్పగించారు. పట్టణానికి చెందిన శ్రీనివాస్,లావణ్య 15 రోజులు క్రితం సెల్‌ఫోన్లు పోగొట్టున్నారు. బాధితులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశామన్నారు. నూతన టెక్నాలజీని వినియోగించి ఫోన్లను స్వాధీనం చేసుకొని బాధితులను స్టేషన్‌కు పిలిపించి అప్పగించామన్నారు.

పంచాయతీ కార్మికుల బకాయిలు చెల్లించాలి

మిరుదొడ్డి ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న పంచాయతీ కార్మికులు

మిరుదొడ్డి, డిసెంబర్ 27 : గ్రామ పంచాయతీ కార్మికుల బకాయిలు చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీఐటీయూ మండల ప్రధాన కార్యదర్శి మద్దెల ఆంజనేయులు అన్నారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా టోకెన్ సమ్మెకు పిలుపునిచ్చారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మిరుదొడ్డి ఎంపీడీవో కార్యాలయం సఫాయి కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల వేతనాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

వెలికట్ట క్రాస్‌రోడ్డు వద్ద ...

కొండపాక(కుకునూరుపల్లి), డిసెంబర్ 27 : గామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వడంతో పాటు సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బర్మా కొమురయ్య అన్నారు. జేఏసీ టోకెన్ సమ్మె పిలుపులో భాగంగా వెలికట్ట క్రాస్‌రోడ్డు వద్ద గామపంచాయతీ కార్మికులతో కలిసి ఆయన నిరసన చేపట్టారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండలాధ్యక్షుడు పల్లె శ్రీనివాస్, నాయకులు పెరిక మల్లేశం, యాదగిరి, పరశురాములు, కిష్టయ్య పాల్గొన్నారు.

సిద్దిపేటలో..

సిద్దిపేట,డిసెంబర్27: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాల స్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు టోకెన్ సమ్మె చేస్తున్న సందర్భంగా జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట సిద్దిపేట రూరల్, అర్బన్, నారాయణరావుపేట మండల కార్మికులు సమ్మెను ప్రారంభించిన గోపాల స్వామి మాట్లాడారు. గామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవి కుమార్ ,యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తునికి మహేశ్, నాయకులు బాకీ యాదగిరి, రాజనర్సు, శ్రీకాంత్ కార్మికులు పాల్గొన్నారు.

సిద్దిపేట: పంచాయతీ కార్మికుల సమ్మెలో మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి

గజ్వేల్‌లో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

హుస్నాబాద్‌లో మన్మోహన్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మన్మోహన్‌కు ఘన నివాళి

జిల్లా వ్యాప్తంగా చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రజలు

వర్గల్: మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

మాజీ ప్రధాని మన్మోహన్ మృతికి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సంతాపం తెలిపారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా మన్మోహన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ మన్మోహన్ మృతి దేశానికి తీరని లోటన్నారు. ప్రధానమంత్రిగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. సంస్కరణల ఫలితంగానే దేశం అగ్రరాజ్యాలతో పోటీ పడేవిధంగా ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు.

–సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్
నమస్తే తెలంగాణ, డిసెంబర్ 27

మిరుదొడ్డి: కొండాపూర్‌లో మన్మోహన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పెద్దిరాజు

మద్దూరు(ధూళిమిట్ట): మద్దూరులో మన్మోహన్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మద్దూరు(ధూళిమిట్ట): బైరాన్‌పల్లిలో మన్మోహన్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

నేడు ఎమ్మెల్యే 'పల్లా' పర్యటన

చేర్యాల, డిసెంబర్ 27 : మద్దూరు, ధూళిమిట్ట, చేర్యాలలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి శనివారం పర్యటించనున్నారు.ఉదయం 10 గంటలకు మద్దూరులోని తహసీల్ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్,బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయనున్నారు.అనంతరం ధూళిమిట్ట మండల కేంద్రంలో 11గంటలకు జరిగే కార్యక్రమంలో సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కులు అందించనున్నారు.పట్టణంలోని రేణుకా గార్డెన్స్‌లో 11.30గంటలకు జరిగే కార్యక్రమంలో చేర్యాల టౌన్, చేర్యాల, కొమురవెల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించనున్నారు.ఆయా మండలాల్లో జరిగే కార్యక్రమాలకు లబ్ధిదారులతో పాటు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సకాలంలో హాజరుకావాలని పార్టీవర్గాలు కోరాయి.

పీడీఎస్‌యూ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

సిద్దిపేట,డిసెంబర్27: సమస్యలపై ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) 50 ఏండ్లుగా నిరంతరం పోరాటాలు చేస్తున్నదని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం సిద్దిపేటలో జనరల్ కౌన్సిల్ సమావేశంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా నూతన అధ్యక్షుడిగా దేవులపల్లి రమేశ్(నంగునూరు), జిల్లా ప్రధాన కార్యదర్శిగా గ్యార గణేశ్(సిద్దిపేట), జిల్లా ఉపాధ్యక్షుడిగా హరిప్రసాద్(కోహెడ) ,జిల్లా సహాయ కార్యదర్శిగా కిరణ్(దుబ్బాక), జిల్లా కోశాధికారిగా కుమార్(గజ్వేల్)తోపాటు జిల్లా కమిటీ సభ్యులుగా సాయి కిరణ్,ఆనంద్, ప్రకాశ్, నితిన్‌ను ఎన్నుకున్నారు.కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు నాగరాజు, ఉదయ్, రాజు, నవీన్ ,గణేశ్, ప్రవీణ్ ,మధు పాల్గొన్నారు.

కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

సిద్దిపేట,డిసెంబర్27: హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాలస్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు మామిడాల కనకయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఐకేపీలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు ప్రభుత్వమే రేటు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు పైబడిన హమాలీ కార్మికులకు రూ. పదివేల పెన్షన్ ఇవ్వాలని, ప్రమాదవశాత్తు చనిపోయిన వారికి రూ.పది లక్షల ఎక్స్‌గ్రేషియా, సహజ మరణాలు పొందిన వారికి రూ.ఐదు లక్షలు ఇవ్వాలని కోరారు. సమావేశంలో ఎల్లయ్య, భిక్షపతి, రాజయ్య, బాలరాజు,బాల పోశయ్య, పర శురాములు, మహేశ్ పాల్గొన్నారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి

సిద్దిపేట టౌన్,డిసెంబర్ 27 : వాహనదారులు నిబంధనలు పాటించాలని సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు. సిద్దిపేటని పలు ప్రాంతాల్లో శుక్రవారం పోలీస్ సిబ్బందితో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టుబడిన వాహనదారులకు పోలీస్‌స్టేషన్ ఆవరణలో కౌన్సిలింగ్ నిర్వహించారు. అంతకు ముందు 13 మంది వాహనదారులకు రూ. 12,500 జరిమానా విధించారు.

మందు బాబులకు జరిమానా

మద్యం తాగి వాహనాలు నడిపిన మందు బాబులకు సిద్దిపేట న్యాయస్థానం జరిమానా విధిస్తూ శుక్రవారం తీర్పు వెలువరించింది.ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ..ట్రాఫిక్ సర్కిల్ పరిధిలో శుక్రవారం వివిధ ప్రాంతాల్లో సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించామన్నారు.ఈ సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 13 మందిని పట్టుకున్నామన్నారు. మందు బాబులను న్యాయమూర్తి కాంతరావు ఎదుట హాజరుపర్చగా విచారణ జరిపి వాహన దారులకు రూ. 21, 500 జరిమానా విధించారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, గిర్మాపూర్, గిర్మాపూర్ గ్రామం, వర్గల్ మండలం, మెదక్ జిల్లా ఇప్పుడు సిద్దిపేట, తెలంగాణ-502 334 వద్ద మరియు గిర్మాపూర్, గిర్మాపూర్ గ్రామం, వర్గల్ మండలం, మెదక్ జిల్లా ఇప్పుడు సిద్దిపేట, తెలంగాణ-502 334 వద్దగల వారి నివాస స్థలం (సరిహద్దులు: ఉత్తరం: కిష్టయ్య భూమి, దక్షిణం: విక్రయదారుల భూమి, తూర్పు: యాదయ్య మరియు చిట్టయ్య భూమి, పడమర: వెడల్పు రోడ్) కలిగిన వారు **శ్రీ చిటుకుల సత్యనారాయణరెడ్డి**, తండ్రి: ప్రతాప్‌రెడ్డి మరియు **శ్రీ చిటుకుల విష్ణువర్ధన్‌రెడ్డి**, తండ్రి: ప్రతాప్‌రెడ్డి వారి టైటిల్‌ను నేను పరిశీలిస్తున్నాను, యజమాని పేరు **శ్రీ చిటుకుల సత్యనారాయణరెడ్డి**, తండ్రి: ప్రతాప్‌రెడ్డి మరియు **శ్రీ చిటుకుల విష్ణువర్ధన్‌రెడ్డి**, తండ్రి: ప్రతాప్‌రెడ్డి, సర్వే నెం. 55/1లో ఎక. 1-24 గుంటల విస్తీర్ణం (**విష్ణువర్ధన్‌రెడ్డి**) మరియు సర్వే నెం. 55/6లో ఎక. 0.39 గుంటల విస్తీర్ణం (**సత్యనారాయణరెడ్డి**), మొత్తం ఎక. 2-23 గుంటల విస్తీర్ణం.

పైన తెలిపిన ఏదేని భూమి లేదా అందలి భాగానికి సంబంధించి అమ్మకం, ఎక్ఛేంజ్, బదిలీ, లీజు, సబ్-లీజు, తనఖా, గిఫ్ట్, కౌలు, లైసెన్స్, ట్రస్ట్, వారసత్వం, వీలునామా, స్వాధీనత, చార్జ్, లీస్, అనుభోగ హక్కు లేదా ఇతరత్రా ద్వారా ఏదే